https://epaper.tharangalu.in
RNI. TELTEL / 2022 / 83463
జాతీయ దిన ప్రతిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
గురువారం
26 ఫిబ్రవరి 2026
సంపుటి 101
సంచిక 123
పేజీలు 8
వెల రూ. 5.00

Published From : Hyderabad,Circulated:Telangana,Andhrapradesh
Epaper: www.tharangalu.in.com

న్యాయ వ్యవస్థపై
## దాడి సహించం
రాజకీయ నాయకులు, మంత్రులు, దర్యాప్తు సంస్థల్లో ఉన్న అవినీతిని ఎందుకు ప్రస్తావించలేదు: జస్టిస్ బాగ్చీ
సుమోటోగా స్వీకరించిన అత్యున్నత న్యాయస్థానం



2 లో


ద్వైపాక్షిక సంబంధాల
## బలోపేతమే లక్ష్యం!



- ఉగ్రవాదంపై రాజీలేని పోరాటం చేయాలి
- ఇజ్రాయెల్ పార్లమెంట్‌లో మోదీ పిలుపు
- హమాస్ కిరాతక దాడిని ఖండించిన భారత ప్రధాని
- ఇరుదేశాల మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం దిశా అడుగులు
- గాజా శాంతి చొరవకు మద్దతిస్తామన్న మోదీ
- మోదీ గొప్ప నాయకుడు.. భారత్ గొప్ప శక్తి: నెతన్యాహు

నెతన్యాహుజరూసెలేం, **ఫిబ్రవరి 25, తరంగాలు:** ప్రపంచంలో ఉగ్రవాదం ఎక్కడ ఉన్నా అది ప్రపంచ శాంతికే ముప్పు అని, దానిపై రాజీలేని పోరాటం చేయాలని ఇజ్రాయెల్ పార్లమెంట్‌లో ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. ప్రధాని మోదీ రెండు రోజుల పర్యటన నిమిత్తం బుధవారం ఢిల్లీ నుంచి ఇజ్రాయెల్‌కు వెళ్లారు. ఆ దేశ టెల్ అవీవ్ విమానాశ్రయంలో ఆయనకు ఘనస్వాగతం లభించింది. ప్రోటోకాల్‌ను పక్కన పెట్టి ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు, ఆయన భార్య సారా నెతన్యాహు స్వయంగా విమానాశ్రయానికి వచ్చి మోదీని ఆహ్వానించారుఈ సందర్భంగా ఇరు దేశాల నేతలు ఒకరినొకరు ఆత్మీయంగా ఆలింగనం చేసుకున్నారు. మోదీ గౌరవార్థం విమానాశ్రయంలో ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రధాని ధరించిన కుర్తాపై ఉన్న కేసరి రంగు పాకెట్ స్క్వేర్ అందరినీ ఆకర్షించింది. సారా నెతన్యాహు కూడా అదే రంగు దుస్తులు ధరించారు. దీనిని చూసిన నెతన్యాహు ఇది 'కేసరి అనుబంధం' అని సరదాగా వ్యాఖ్యానించారు. మోదీ అద్భుతమైన నాయకుడని ఆయన ప్రశంసించారఅనంతరం ఇజ్రాయెల్ పార్లమెంటు (క్నెసెట్)లో మోదీ చారిత్రాత్మక ప్రసంగం చేస్తూ.. ఉగ్రవాదంపై రాజీలేని పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ప్రపంచంలో ఎక్కడ ఉగ్రవాదం ఉన్నా, అది అన్ని చోట్లా శాంతికి ముప్పు కలిగిస్తుందని హెచ్చరించారు. 2023 అక్టోబర్ 7న హమాస్ జరిపిన కిరాతక దాడిని తీవ్రంగా ఖండిస్తూ.. ఈ కష్టసమయంలో భారత్ పూర్తి దృఢ నిశ్చయంతో ఇజ్రాయెల్‌కు అండగా ఉంటుందని స్పష్టం చేశారు. 26/11 ముంబై దాడుల సమయంలో భారత్ అనుభవించిన వేదనను, ఆ దాడుల్లో ప్రాణాలు కోల్పోయిన ఇజ్రాయెల్ పౌరులను ఈ సందర్భంగా మోదీ స్మరించుకున్నారు. ఏ కారణం కూడా పౌరుల హత్యను లేదా ఉగ్రవాదాన్ని సమర్థించలేదని మోదీ ఉద్ఘాటించారు. తన ప్రసంగంలో మోదీ భారత్ మధ్య ఉన్న చారిత్రక సంబంధాలను ప్రస్తావిస్తూ, భారత్‌లో యూదు సమాజం ఎప్పుడూ వివక్షకు గురికాకుండా, పూర్తి స్వేచ్ఛతో జీవిస్తోందని త్వరలోనే ప్రపంచంలోని మొదటి మూడు ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా నిలుస్తుందని ఆశాభావం

వివరాలు2లో..



సోలార్ ప్యానెల్స్‌పై
## ట్రంప్ సుంకాలు

**భారత్‌పై 126 శాతం, ఇండినేషియాపై 143 శాతం,లావోస్‌పై 81 శాతం విధింపు**
**అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ మరింత దూకుడు**

వాషింగ్టన్,**ఫిబ్రవరి 25, తరంగాలు:** ఒకపక్క కోర్టు అక్షింతలు వేసినా, తీర్పులిచ్చినా, మరోపక్క అంతర్జాతీయంగా వ్యతిరేకత వస్తున్నా, ఇం కోపక్క ఇటీవలే ఇండియా మధ్య మధ్యంతర వాణిజ్య ఒప్పందం చేసుకున్నా భారత్ విషయంలో అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ దూ కుడులో మాత్రం లేదు. తాజాగా భారత్ నుంచి అమెరికా దిగుమతులు చేసుకునే సోలార్ ఉత్పత్తులపై ప్రాథమికంగా 126 శాతం సుం కాల్ని విధిస్తున్నట్లు ట్రంప్ తెలిపారు. ఫ్యా రెట్ సబ్సిడీల ఆధారంగా ఈ రేటు నిర్ణయిం చినట్లు పేర్కొన్నారు. ఈ విషయంలో భారత్ సోలార్ తయారీ రంగంలో అన్యాయమైన పద్ధతిలో సబ్సిడీలు ఇస్తోందని, దీనివల్ల అ మెరికా స్థానిక తయారీదారులు నష్ట పోతున్నారని అమెరికా వాణిజ్యవిభాగం

వివరాలు2లో..

గ్లాసెడు
## పాలూ గరళమే?
రాజమండ్రి విషాదం తర్వాత రాష్ట్రంలో 'కల్తీ' కలవరం
రసాయనాల మిశ్రమంతో ప్రజారోగ్యం ఛిన్నాభిన్నం
పర్యవేక్షణ కరువైన తనిఖీ వ్యవస్థ
కేరళ తరహా కఠిన నిర్ణయాలు ఇక్కడా అవసరం



2 లో



ఒడిశాలో
## అవినీతి గని
- కట్టలకు కట్టలు కరెన్సీ నోట్లు.. 4 కోట్లు
- 30 వేల లంచం తీసుకుంటూ పట్టుబడ్డ గనులశాఖ అధికారి మోహంతి
- ట్రాలీ బ్యాగులు, అల్మరాల నిండా డబ్బు
- రాష్ట్రంలో ప్రభుత్వ అధికారి నుంచి పెద్దమొత్తంలో అవినీతి నగదు పట్టుబడడం ఇదే మొదటిసారి
- అవినీతి కేసులో బయటపడిన ఒడిశా మైనింగ్ ఆఫీసర్ బండారం
- ఒడిశాలో ఇంత పెద్దమొత్తం నగదుతో పట్టుబడిన మొదటి ప్రభుత్వ అధికారి

**భువనేశ్వర్, ఫిబ్రవరి 25,తరంగాలు:** ఒడిశా విజిలెన్స్ అధికారులు పన్నిన వలకు 'మైనింగ్' అవినీతి తిమింగళం చిక్కింది. రూ.30 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడిన గనులశాఖ డిప్యూటీ డైరెక్టర్ దేబ్రత మోహంతి ఇంటి సోదా చేయగా, కట్టలకు కట్టలు కరెన్సీ నోట్లు బయటపడ్డాయి. అల్మారాలు, ట్రావెల్ బ్యాగులు, బీరువాలు.. ఎక్కడ వెతికినా నోట్ల కట్టలే కనిపించాయిఅలా.. విజిలెన్స్ అధికారులు మొత్తంగా ఆఫీసర్ ఇంటి నుంచి సుమారు 4 కోట్ల నగదును స్వాధీనం చేసుకున్నారు. ఒడిశా చరిత్రలో ఇంత పెద్దమొత్తంలో ఒక ప్రభుత్వ అధికారి ఇంట్లో నగదు దొరకడం ఇదే మొదటిసారి కావడం గమనార్హం. విజిలెన్స్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. కటక్ సర్కిల్‌లోని మైన్స్ శాఖకు చెందిన డిప్యూటీ డైరెక్టర్ దేబబ్రత మహంతి ఇంట్లో బుధవారం తనిఖీలు చేసిన విజిలెన్స్ శాఖ ఆశ్చర్యానికి గురైందిఆ ఇంటి నుంచి సుమారు 4 కోట్ల నగదును స్వాధీనం చేసుకున్నారు. భువనేశ్వర్‌లో ఉన్న అతని ఫ్లాట్ నుంచి బుధవారం ఉదయం ఆ డబ్బును సీజ్ చేశారు. అయితే మహంతి హంతిని మంగళవారం ట్రాప్ చేశారు. ఓ బొగ్గు వ్యాపారి లైసెన్స్



వివరాలు2లో..

మ్యానుఫ్యాక్చరింగ్
## పవర్‌గా తెలంగాణ



2 లో

- అంతర్జాతీయ సంస్థలను ఆకర్షించేలా ప్రణాళికలు అవసరం
- సీఎం రేవంత్‌రెడ్డితో అడోబ్ సీఈవో శంతను నారాయన్ భేటీ
- ఏఐ రెవల్యూషన్, భవిష్యత్‌లో సమర్థవంతంగా ఏఐ వినియోగంపై చర్చ
- తెలంగాణను అభివృద్ధి పథంలోనడిపించేందుకు మరింత సహకరించాలి

## మానవత్వానికే మచ్చ



- బాధిత కుటుంబానికి కోటి రూపాయల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి
- కుమ్మెర గట్టు బాధితులను పరామర్శించిన బీఆర్ఎస్ నేత కేటీఆర్ బీఆర్ఎస్ నేత కేటీఆర్

**నాగర్‌కర్నూల్ ఫిబ్రవరి 25, తరంగాలు:** కుమ్మెర గట్టు జాతరలో మానవత్వాన్ని మంటగలి పేలా వ్యవహరించిన నిందితులను శిక్షించా ల్సిన బాధ్యత ఈ పాలకుల దేనని మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు అన్నా రు. అభం శుభం తెలియని రెండు నెలల పసి గుడ్డు తన తల్లిదండ్రులతో మల్లన్న దర్శనం కోసం వచ్చిందేగాని, మీరు కులుకుతున్న గద్దెను అడిగిందా? మీరు కూడబె ట్టుకున్న సంపాదన అడిగిందా.. మానవత్వం కలిగిన ప్రతిమనిషి చలిం చిపోక తప్పని ఘటన ఇది అని, ఇది సభ్యసమాజం తలదించుకునేలా

వివరాలు2లో..

# గ్లాసెడు పాలూ గరళమే?

రాజమండ్రి: కల్తీ పాలు తాగి ఐదుగురి ప్రాణాలు గాల్లో కలవడం, మరో ఎనిమిది మంది మృత్యువుతో పోరాడుతుండటం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లను ఉలిక్కిపడేలా చేసింది. కేరళ వంటి రాష్ట్రాలు ప్రజారోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని నాణ్యత లేని డెయిరీలపై ఉక్కుపాదం మోపుతుంటే, మన దగ్గర మాత్రం పరిస్థితి నానాటికీ దిగజారుతోంది. రాష్ట్రంలో పాడి సంపద తగ్గినా.. పాల ప్యాకెట్ల అమ్మకాలు మాత్రం పెరుగుతున్నాయి.బ్రాండెడ్ కంపెనీల పాల ప్యాకెట్లతోపాటు అనేక వందల కంపెనీల పాల ప్యాకెట్ల అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. డిమాండ్‌కు సరిపడా ఉత్పత్తి లేకపోవడం అక్రమార్కులకు వరంగా మారింది. అమాయక ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న 'వైట్ పాయిజన్' మాఫియా నెమ్మదిగా 'చాప కింద నీరులా' అంతటా విస్తరిస్తోంది. పర్యవసానంగా వ్యాపారుల కాసుల కక్కుర్తి పాపాలు, సామాన్యుడి గ్లాసులో విషాన్ని నింపుతున్న వైనంపై 'ప్రత్యేక' కథనం.. కరీంనగర్ ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌ఓ) ప్రమాణాల ప్రకారం ప్రతి మనిషికి రోజుకు కనీసం 180 మిల్లీలీటర్ల పాలు అవసరం. రాష్ట్రంలో రోజుకి సుమారు 20లక్షల లీటర్ల పాలు ఇతర రాష్ట్రాల నుంచి దిగుమతి అవుతున్నాయి. రాష్ట్రంలో ఉత్పత్తి అవుతున్న పాలు రాష్ట్ర అవసరాలను తీర్చే స్థాయిలో లేవు. పాడి పశువుల సంఖ్య తగ్గడం వల్ల పాల ఉత్పత్తిలో గణనీయమైన కోరత వచ్చిందని అధికారులు అంటున్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని 33 లక్షల జనాభా లెక్కన చూస్తే, రోజువారీ అవసరాలకు దాదాపు 5.5 లక్షల నుంచి 6.5 లక్షల లీటర్ల పాలు కావాలి. కానీ, క్షేత్రస్థాయిలో పరిస్థితి దానికి భిన్నంగా ఉంది. ఉమ్మడి జిల్లాలోని గణాంకాలను పరిశీలిస్తే విస్తుపోయే నిజాలు వెలుగుచూస్తున్నాయి.జిల్లాలో ఉన్న సుమారు 5.12 లక్షల పాడి పశువుల (గేదెలు, ఆవులు) ద్వారా ఉత్పత్తి అవుతు న్నది కేవలం 1.80 లక్షల నుంచి 2.20 లక్షల లీటర్లు మాత్రమే. శుభకార్యాలు, టీ కొట్లు, ఇతర వ్యాపార అవసరాలను పరిగణనలోకి తీసుకుంటే ఈ డిమాండ్ 6.5లక్షల లీటర్లవరకు ఉంటుంది. అంటే డిమాండ్‌కు,సరఫరాకు మధ్య సుమారు 4 లక్షల లీటర్ల భారీ అగాధం ఉంది. ఇతర ప్రాంతాల నుంచి వచ్చే ప్యాకెట్ పాలు కొంతమేర భర్తీ చేస్తున్నా, మిగిలిన లక్షల లీటర్ల పాలు ఎక్కడి నుంచి వస్తున్నా యన్నది మిలియన్ డాలర్ల ప్రశ్న. ఈ భారీ లోటును పూడ్చడానికి బయటి ప్రాం తాల నుంచి వచ్చే ప్యాకెట్ పాలు, ప్రయివేట్ డెయిరీలే దిక్కవుతున్నా ఈ ఖాళీని పూరించడానికే అక్రమార్కులు 'కల్తీ' అస్త్రాన్ని వాడుతున్నారనేది స్పష్టమవుతోంది.కనుమరుగవుతున్న పశుసంపదపశుగణనలో పశువుల సంఖ్య గణనీయంగా తగ్గింది. 2019లో ఆవుల సంఖ్య 42,32,383 ఉండగా ఇప్పుడు 30,69,524కు తగ్గింది. గేదెల సంఖ్య 42,26,603 నుంచి 30,52,102కి తగ్గాయి. ఉమ్మడి కరీంనగర్ జిల్లా లో పశువుల సంఖ్య గణనీయంగా తగ్గుతోంది. పదేండ్ల క్రితం 8 లక్షలకు పైగా ఉన్న ఆవులు, గేదెల సంఖ్య ఇప్పుడు 5.12 లక్షలకు పడిపోయింది. హార్వెస్టర్ల వాడకం పెరగడంతో గడ్డిని పొలాల్లోనే కాల్చివేస్తున్నారు. ఫలితంగా పశు గ్రాసం కొరత ఏర్పడింది. మరోవైపు దాణా ధరలు ఆకాశాన్ని తాకడం, ప్రభుత్వం నుంచి అందుతున్న రాయితీలు, రాష్ట్రీయ కృషి వికాస్ యోజన (ఆర్‌కే వీవై) వంటి పథకాలు నిలిచిపోవడంతో రైతులు పాడిని భారంగా భావించి విక్రయిస్తున్నారు.అటకెక్కిన తనిఖీలు.. అధికారుల ఉదాసీనతరాజమండ్రి ఘటన తర్వాత అయినా అధికారులు మేల్కొనాల్సిన అవసరం ఉంది. ఆహార నియంత్రణ విభాగం నామమాత్రంగానే పనిచేస్తోందనే విమర్శలు ఉన్నాయి. కరీంనగర్ ఫుడ్ సేఫ్టీ అధికారి ఇన్‌చార్జిగా ఉండటం వల్ల పర్యవేక్షణ కరువైంది. బల్దియా పరిధిలోనూ ప్రజారోగ్య విభాగం హోటళ్లు, డెయిరీలపై దాడులు చేయడం మర్చిపోయింది. ఫలితంగా వారం రోజుల పాటు నిల్వ ఉండే ప్యాకెట్ పాలు, నాణ్యత లేని గడ్డ పెరుగు విచ్చలవిడిగా మార్కెట్లోకి వస్తున్నాయికల్తీ 'కెమిస్ట్రీ' ఇదేకేవలం 10 లీటర్ల పాలను 20 లీటర్లుగా మార్చే అద్భుత విద్యను కల్తీ మాఫియా కనిపెట్టింది. ఇందులో వాడే పదార్థాలు వింటే ఒళ్లు గగుర్పొడుస్తుంది. చిక్కదనం కోసం యూరియా, వరి పిండి, గంజి పౌడర్, చివరకు డిటర్జెంట్లను కూడా వాడుతున్నారు. పాల నిల్వ కోసం, పాలు విరిగిపోకుండా ఉండేందుకు ఫార్మలిన్, సోడియం హైడ్రాక్సైడ్ వంటి ప్రమాదకర రసాయనాలను కలుపుతున్నారు. పాల దిగుబడి కోసం పశువులకు నిషేధిత 'ఆక్సిటోసిన్' ఇంజక్షన్లు ఇచ్చి పాలను పిండుతున్నారుదీనివల్ల పాలు తాగే చిన్నారుల్లో హార్మోన్ల అసమతౌల్యం ఏర్పడి అకాల యవ్వనం, ఇతర సమస్యలు తలెత్తుతున్నాయి. కొన్నిచోట్ల అసలు పాలు లేకుండానే పాల పొడి, జంతువుల కొవ్వు, నూనెలు కలిపి తెల్లటి ద్రవాన్ని తయారుచేసి మార్కెట్లోకి వదులుతున్నారనే వార్తలూ ఆందోళన కలిగిస్తున్నాయి. ఇలాంటి పాలు తాగుతున్న వారిలో సింహభాగం జనం కిడ్నీ వైఫల్యం, కాలేయ వ్యాధులు, క్యాన్సర్ వంటి తీవ్రమైన ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.కేరళ తరహా కఠిన నిర్ణయాలు అవసరఇటీవల కేరళ ప్రభుత్వం తమ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని నాణ్యత లేని కొన్ని డెయిరీ కంపెనీలను ఏకంగా నిషేధించింది. తెలుగు రాష్ట్రాల్లో కూడా అటువంటి కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సిన సమయం ఆసన్నమైందని ప్రముఖులు సూచిస్తున్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు కల్తీ చేసేవారికి జీవిత ఖైదు వంటి కఠిన శిక్షలు పడేలా చూడాలి. జిల్లాల్లో తగ్గుతున్న పశు సంపదను పెంచేందుకు రాయితీలు పునరుద్ధరించాలి. గతంలో ఉన్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను తిరిగి పట్టాలెక్కించాలి. ప్రతి డెయిరీ, ప్యాకేజింగ్ యూనిట్ వద్ద నిరంతరం తనిఖీలు నిర్వహించాలికల్తీ పాలు..నిశ్శబ్ద హంతకిపాలలో కలుపుతున్న పలురకాల రసాయనాలు నేరుగా జీర్ణకోశాన్ని దెబ్బతీసి, కాలేయ, మూత్రపిండాల వైఫల్యానికి దారితీస్తాయి. పాలు విరిగిపోకుండా వాడే ఫార్మలిన్, సోడియం హైడ్రాక్సైడ్ వంటి రసాయనాలు దీర్ఘకాలంలో క్యాన్సర్‌కు ప్రధాన కారణమవుతున్నాయి. పశువులకు ఇచ్చే ఆక్సిటోసిన్ ఇంజక్షన్ల వల్ల ఆ పాలు తాగే చిన్నపిల్లల్లో హార్మోన్ల మార్పులు జరిగి, అకాల యవ్వనం వంటి తీవ్ర సమస్యలు తలెత్తుతున్నాయి.

# ద్వైపాక్షిక సంబంధాల బలోపేతమే లక్ష్యం!

మొదటి పేజి తరువాయి

వ్యక్తం చేశారుఇరు దేశాల మధ్య వాణిజ్యాన్ని పెంపొందించేందుకు స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టీఏ) దిశగా అడుగులు వేస్తున్నట్లు తెలిపారు. అలాగే గాజా శాంతి చొరవకు భారత్ మద్దతు ఇస్తుందని, చర్చలు, స్థిరత్వం ద్వారానే ఈ ప్రాంతంలో శాంతి సాధ్యమవుతుందని ఆయన ఆకాంక్షించారు. ఇజ్రాయెల్ నీటి వినియోగంపై, వ్యవసాయ తీరుతెన్నులపై ప్రపంచమంతా విస్తుపోతోందని, ఈ దేశంలో ఎక్కడ చూసినా యోగా మంత్రమైందని మోదీ అన్నారుఅనంతరం ఇజ్రాయెల్ పార్లమెంటు ప్రధాని మోదీకి తమ అత్యున్నత పురస్కారమైన 'స్పీకర్ ఆఫ్ ది క్నెసెట్ మెడల్'ను ప్రదానం చేసింది. రెండు దేశాల మధ్య వ్యూహాత్మక సంబంధాలను బలోపేతం చేయడంలో మోదీ కనబరిచిన అసాధారణ నాయకత్వానికి గుర్తింపుగా ఈ గౌరవం దక్కిందిమోదీ గొప్ప నాయకుడు.. భారత్ గొప్ప శక్తి: ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు తన ప్రసంగంలో ప్రధాని మోదీని ప్రపంచ వేదికపై ఒక గొప్ప నాయకుడిగా అభివర్ణించారు. 150 కోట్ల జనాభా కలిగిన భారత్ ఒక గొప్ప శక్తి అని, ఇజ్రాయెల్ చిన్న దేశమైనా తన శక్తిలో ఏమాత్రం తక్కువ కాదని ఆయన అన్నారు. భారత్- ఇజ్రాయెల్ మధ్య ఉన్న కూటమి ఇరు దేశాల శక్తిని రెట్టింపు చేస్తుందని నెతన్యాహు పేర్కొన్నారు. మోదీ ఇచ్చే ఆలింగనం (మోదీ హగ్) ఎంతో ప్రత్యేకమైనదని, అది కేవలం లాంఛనం కాదని, ఇరు దేశాల ప్రజల మధ్య ఉన్న ఆత్మీయతకు అది నిదర్శనమని ఆయన కొనియాడారుకష్టకాలంలో ఇజ్రాయెల్ పక్కన నిలబడినందుకు, సత్యం వైపు నిలిచినందుకు నెతన్యాహు మోదీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మరోవైపు ప్రధాని మోదీ ఇజ్రాయెల్ పర్యటనపై దేశీయంగా విమర్శలు కూడా వ్యక్తమయ్యాయి. కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ, పవన్ ఖేరా మోదీపై విమర్శలు చేస్తూ, అమెరికా వాణిజ్య ఒప్పందం నుంచి దృష్టి మరల్చడానికే ఆయన ఇజ్రాయెల్ వెళ్లారని ఆరోపించారు. పాలస్తీనా విషయంలో భారత్ అనుసరిస్తున్న దశాబ్దాల నాటి విదేశీ విధానానికి ఈ పర్యటన వ్యతిరేకమని సీపీఐ(ఎం) విమర్శించింది.

# సోలార్ ప్యానెల్స్‌పై ట్రంప్ సుంకాలు

మొదటి పేజి తరువాయి

పేర్కొం ది. అంటే భారత్ నుంచి వెళ్లే సోలార్ ప్యానె ల్స్ ధరలు, అమెరికాలో కంటే తక్కువగా ఉన్నాయని అర్థం. అందుకే అమెరికా భారత్ సోలార్ ప్యానెల్స్‌పై భారీ టారిఫ్ విధించింది.మన దేశంతోపాటు మరో రెండు దేశాలపై ట్రంప్ టారిఫ్ విధించారు. ఇండోనేషియా సోలార్ ఉత్పత్తులపై 143 శాతం, లావోస్‌పై 81 శాతానికి దిగుమతి సుంకాల్ని పెంచుతున్నట్లు తెలిపారు. ట్రంప్ ప్రకటనతో అమెరికాకు సోలార్ ఉత్పత్తులను ఎగు మతి చేసే మన కంపెనీలపై తీవ్ర ప్రభావం పడింది. దీంతో బుధవారం స్టాక్‌మార్కెట్లలో సోలార్ స్టాక్స్ భారీగా పతనమయ్యాయి.

# న్యాయ వ్యవస్థపై దాడి సహించం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25: 'పాఠ్యపుస్తకాల్లో న్యాయ వ్యవస్థలో అవినీతి ఉందంటూ పాఠం చేర్చడం ఏమిటి? చిన్నారుల మనసుల్లో ఇలాంటి ఆలోచనలు ఎలా నాటు తారు? న్యాయ వ్యవస్థను కించపరిచేలా వ్యవహరిస్తే చూస్తూ ఊరుకోవాలా? రాజకీయ నాయకులు, మంత్రులు, దర్యాప్తు సంస్థల్లో ఉన్న అవినీతిని పుస్తకాల్లో ఎందుకు ప్రస్తావించలేదు?' అని నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ (ఎన్సీఈఆర్టీ) తీరుపై సుప్రీంకోర్టు బుధవారం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది.సంస్థ గౌరవాన్ని దెబ్బతీసే ప్రయత్నాలను సహించేది లేదని పేర్కొంది. న్యాయవ్యవస్థను టార్గెట్ చేస్తే మేము ఎవ్వరినీ సహించబోమని సీజేఐ తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ అన్నారు. ఎన్సీఈఆర్టీ తీసుకున్న ఈ నిర్ణయం వెనుక ఉన్న ఉద్దేశాలను త్వరలోనే తేలుస్తామని చెప్పారు. ఈ అంశాన్ని అత్యున్నత న్యాయస్థానం సుమోటోగా స్వీకరించి, వేగవంతం చేసింది. 8వ తరగతి సామాజిక శాస్త్రంలో 'న్యాయవ్యవస్థలో అవినీతి' అనే అంశాన్ని కొత్తగా చేర్చారు. దీనిపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ తీవ్రంగా స్పందించారు.దేశవ్యాప్తంగా హైకోర్టు న్యాయమూర్తులందరూ ఈ పాఠం పట్ల ఆందోళన వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. న్యాయవ్యవస్థ ప్రతిష్టను దిగజార్చేలా ఉన్న ఈ అంశాలను తాము గమనించామన్నారు. ఇది వ్యవస్థపై కావాలని చేస్తున్న దాడిగా సుప్రీంకోర్టు అభివర్ణించింది. సీనియర్ న్యాయవాదులు కపిల్ సిబల్, అభిషేక్ మను సింఘ్వీ ఈ వివాదాన్ని బుధవారం సుప్రీంకోర్టు దృష్టికి తీసుకొచ్చారు. రాజకీయ నాయకులు, మంత్రులు, దర్యాప్తు సంస్థల్లో ఉన్న అవినీతిని పుస్తకాల్లో ఎందుకు ప్రస్తావించలేదని వారు ప్రశ్నించారు.కేవలం న్యాయవ్యవస్థనే లక్ష్యంగా చేసుకోవడం వెనుక కుట్ర ఉందన్న అనుమానాన్ని వ్యక్తం చేశారు. దేశంలోని ఇతర వ్యవస్థల అవినీతిని ఎందుకు కప్పిపుచ్చుతున్నారని కపిల్ సిబల్ నిలదీశారు. ఎనిమిదో తరగతి విద్యార్థుల మనసులు చాలా సున్నితంగా ఉంటాయని న్యాయవాదులు వాదించారు. వారికి పాలనా వ్యవస్థల పట్ల గౌరవం పెంచాలే తప్ప, ఇలాంటి పాఠంతో అయోమయానికి గురి చేయకూడదని కోరారు.న్యాయవ్యవస్థ దేశ ప్రజాస్వామ్యాన్ని ఎలా కాపాడుతుందో వివరించడంలో ఎన్సీఈఆర్టీ విఫలమైందని మండిపడ్డారు. కేశవానంద భారతి వంటి చారిత్రాత్మక తీర్పుల గురించి ఎందుకు చెప్పలేదని ప్రశ్నించారు. న్యాయవ్యవస్థ ప్రతిష్టను కాపాడేందుకు చట్టం తన పని తాను చేసుకుపోతుందని ప్రధాన న్యాయమూర్తి హెచ్చరించారు.

# మానవత్వానికే మచ్చ

మొదటి పేజి తరువాయి

చేసిందని కేటీఆర్ అన్నారు. క్రూరంగా వ్యవహరించిన ఆ నిందితులు స్వేచ్ఛగా బయటతిరిగే అవకాశం కల్పించింది ఈ పాలకులేనని ఆయన మండిపడ్డారు. గుండెలు అవిసిపోయేంత హృదయవిదారక ఘటన జరిగినప్పటికీ.. ఇప్పటికీ పోలీసులు నిందితులను అరెస్టు చేయకపోవడం అప్రజాస్వామికమన్నారుపేదలు దర్శనానికి వెళితే మరణశాసనం రాసిన పెత్తందారులను జైళ్లకు పంపాల్సిందేనని ఆయన మండిపడ్డారు. బుధవారం నాగర్‌కర్నూల్ పర్యటన సందర్భంగా కుమ్మెర గట్టు మల్లన్న స్వామి జాతర వద్ద జరిగిన ఘటనలో రెండు నెలల బిడ్డను కోల్పోయిన దంపతులను కేటీఆర్ ఓదార్చారు. అంబేద్కర్ చౌరస్తాకు చేరుకొని అంబేద్కర్ విగ్ర హానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు అనంతరం బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ చైర్మన్ విశారదన్ మహరాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శిబిరంలో కుమ్మెర గ్రామానికి చెందిన గణేష్ మౌనిక దంపతులను, ఆ కుటుంబాన్ని పరామర్శించారురెడ్డి కులస్తులు రజక కుటుంబంపై దాడిచేసిన తీరును ఆయన అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. 10 లక్షలు ఇచ్చి ఇంటి నిర్మాణానికి సాయపడతామని చెప్పినా, తమపై కులం పేరుతో దూషిస్తూ మూకుమ్మడి దాడిచేసి తన బిడ్డ మరణానికి కారణమైన నిందితులను శిక్షించాలని బాధిత కుటుంబం కోరుతున్నట్లు ఆయన చెప్పారు.అమానవీయంగా పసికందు ప్రాణాలు తీసినవారిని వెనుకేసుకు వస్తే వారిని సైతం దోషులుగా పరిగణించాల్సి ఉంటుందని కేటీఆర్ హెచ్చరించారు. దైవదర్శనానికి టికెట్లు ఎందుకు కొనాలని అడిగినందుకే పసికూనపై దాడిచేస్తారా అని మండిపడ్డారు. ఇలాంటి హృదయవిదారక ఘటనలు జరిగినప్పుడు పోలీసులు సుమోటోగా కేసును స్వీకరించాల్సిందిపోయి, బాధితులు దరఖాస్తు పెట్టినా పట్టించుకోకపోవడం దారుణమన్నారు. 'మనిషి పుట్టిన తర్వాత ఐదు నిమిషాలకు కులం వచ్చి చేరుతుందిమనిషి పుట్టిన తర్వాత ఐదు నిమిషాలకు మతం వచ్చి చేరుతుంది.. ఈ కుల, మతాలు మనిషి సృష్టించుకున్నవే. కులాల పేరిట, మతాల పేరిట అహంభావమేమిటి? పొత్తిల్లలో రెండునెలల పసికందుకు పాలు ఇవ్వాల్సిన తల్లి.. ఇదిగో ఇక్కడ కూర్చొని కన్నీళ్లు పెట్టుకుంటున్నది' అని ఆయన ఉద్వేగంగా చెప్పారు. కులహంకారంతో పసిపాప ప్రాణాలు బలిగొన్న ఈ దారుణ ఘటనతో తెలంగాణ సమాజం సిగ్గుతో తలదించుకోవాల్సిన పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. బాధితులపైనే ఎదురు కేసులు పెట్ట డం దారుణమన్నారరాష్ట్రంలో పాలకులు రాజ్యాంగాన్ని సైతం ఖననం చేశారని, పోలీసు లు అధికార పార్టీకి కొమ్ముకాస్తూ సామాన్యులకు న్యాయాన్ని దూరం చేస్తున్నారని మండి పడ్డారు. పసికందు మృతికి కారణమైన ఎనిమిది మంది నిందితులను వెంటనే అరెస్టు చేయాలని, బాధిత కుటుంబానికి రూ.కోటి నష్టపరిహారం ఇవ్వడంతో పాటు ఒకరికి ప్రభు త్వ ఉద్యోగం ఇవ్వాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. బాధితులను పరామర్శించడానికి వెళ్లిన తనను అడ్డుకునే ప్రయత్నం చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ అహంకారానికి నిదర్శనమన్నారుపసిపాప మరణానికి కారణమైన 8 మందిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుతోపాటు మర్డర్ కేసును నమోదు చేసి దోషులను కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి న్యాయంజరిగేదాకా తాను అండగా ఉంటానని, వచ్చే అసెంబ్లీ సమావేశాల్లోనూ తమ పార్టీ ఈ అంశంలో కాంగ్రెస్ పార్టీని ప్రశ్నిస్తుందన్నారు. అనంతరం బాధిత కుటుంబానికి తక్షణసాయంగా ఆయ న స్వయంగా లక్ష రూపాయలు అందజేశారు. పార్టీ నుంచి 10 లక్షల సహాయాన్ని ప్రకటించారు.ఉద్యమాల పురిటి గడ్డపై..:- ఎమ్మెల్సీ గోరటి వెంకనఅనేకమంది నాయకులకు, ఉద్యమకారుల కు పురుడుపోసిన ఈ గడ్డపై పసికూనను పొట్టనపెట్టుకున్న ఘటన జరగడం దారుణం అని ఎమ్మెల్సీ, ప్రముఖ కవి, వాగ్గేయకారుడు గోర టి వెంకన్న అన్నారు. ప్రభుత్వాలు వస్తుంటా యి, పోతుంటాయి అని పాలకులు ఎవరైనా సామాజిక బాధ్యతను విస్మరించరాదని అన్నా రు. దోషులను అరెస్టుచేసి సామాజిక న్యాయాన్ని కాపాడే విధానం ఇక్కడినుండే ప్రారంభం కావాలని ఆయన పిలుపునిచ్చారు.

# ఒడిశాలో అవినీతి గని

మొదటి పేజి తరువాయి

కోసం అతను 30 వేల లంచం తీసుకున్నాడు. ఆ క్రమంలో అతన్ని విజిలెన్స్ అధికారులు పట్టుకున్నారు. అయితే అతనికి చెందిన పలు ప్రాంతాల్లో అధికారులు సోదాలు చేపట్టారపాటియాలోని శ్రీవిహార్‌లో ఉన్న నేచర్ క్రెస్ట్ అపార్ట్‌మెంట్‌తో పాటు భద్రక్ జిల్లాలో ఉన్న మాతసాహి ఇంట్లో తనిఖీలు నిర్వహించారు. ప్రస్తుతం అతను నివాసం ఉంటున్న ఫ్లాట్ నుంచి కళ్లు చెదిరే రీతిలో డబ్బు దొరికింది. ట్రాలీ బ్యాగులు, అల్మారాల్లో కోట్లకొద్దీ కరెన్సీ కట్టలను దాచినట్లు గుర్తించారు. సీజ్ చేసిన డబ్బును అధికారులు ఇంకా లెక్కిస్తున్నారు. నిందిత ఆఫీసర్ రూమ్‌లో నుంచి రెండు లక్షల నగదు సీజ్ చేశారభువనేశ్వర్‌లో ఉన్న పహలాలోని రెండు అంతస్తుల బిల్డింగ్‌తో పాటు ఇతర ఆస్తులను స్వాధీనం చేసుకున్నారు. విజిలెన్స్ డైరెక్టర్ యశ్వంత్ జెత్వా మీడియాతోమాట్లాడుతూ.. 'ఇది ఒక సాధారణ లంచం కేసు అనుకున్నాం. కానీ, లంచం కేసులో ఇంత పెద్ద మొత్తంలో డబ్బు దొరుకుతుందని ఊహించలేదు. రాష్ట్రంలో ఇంత పెద్ద మొత్తంలో నగదు దొరకటం ఇదే మొదటి సారి' అని తెలిపారు. లక్ష్యం!

# మ్యానుఫ్యాక్చరింగ్ పవర్‌గా తెలంగాణ

హైదరాబాద్,: తెలంగాణను మాన్యుఫ్యాక్చరింగ్ పవర్‌గా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూ చించారు. ఇందుకు కొన్ని ముఖ్యమైన సంస్థలను ఆకర్షించేలా ప్రణాళికలు రూపొందిచాల్సిన అవసరం ఉందని సీఎం అభిప్రాయపడ్డారు. బుధవారం జూబ్లీహిల్స్‌లో సీఎం నివాసంలో అడోబ్ సీఈవో, తెలంగాణ రైజింగ్ 2047 విజన్ బోర్డు సభ్యులు శంతన్ నారాయణ్ సీఎం రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకం గా కలిశారు.గ్లోబల్ ట్రెండ్స్, అవకాశాలపై ప్రభుత్వపరంగా చేపట్టాల్సిన చర్యలపై ఈ సం దర్భంగా సీఎంతో శంతను నారాయణ్ చర్చించారు. గ్లోబల్ మ్యానుఫ్యాక్చరింగ్, గ్రీన్ ఎనర్జీ, ఉద్యోగాలపై ఏఐ ప్రభావం, స్కిల్లింగ్ అండ్ రీ స్కిల్లింగ్‌కు సంబంధించిన అంశాలపై చర్చించారు. ఎకానమీపై ఏఐ రెవల్యూషన్ ప్రభావం, రాబో యే రోజుల్లో ఏఐని సమర్థవంతంగా వినియోగించుకునే అంశాలపై శంతను నారా యణ్‌తో సీఎం చర్చించారు. తెలంగాణను అభివృద్ధి పథంలో ముందుకు నడిపిం చేం దుకు మరింత సహకరించాలని ఈ సందర్భంగా సీఎం కోరారు.

# విఎస్ఆర్ ఏవియేషన్‌తో సంబంధం లేదు

అమరావతి : విఎస్ఆర్ ఏవియేషన్ సంస్థకు, హెరిటేజ్‌కు ఎటువంటి లావాదేవీలు లేవని మానవ వనరులశాఖ మంత్రి నారా లోకేష్ తెలిపారు. బుధవారం అసెంబ్లీ లాబీల్లో తనను కలిసిన విలేకరులతో ఆయన కొద్దిసేపు ముచ్చటించారు. హెరిటేజ్ ఫిన్ లీస్ సంస్థ 1996లోనే స్థాపించామన్నారు. అనేక ఇతర సంస్థల మాదిరిగానే 2022లో హెరిటేజ్ ఫిన్ లీస్ వద్ద విఎస్ఆర్ ఏవియేషన్ ఫైనాన్స్ తీసుకుందన్నారు. ఆ తరువాత ఇప్పటి వరకు విఎస్ఆర్ ఏవియేషన్స్‌తో హెరిటేజ్‌కు ఎలాంటి లావాదేవీలు లేవన్నారు. ఈ రోజు తాము అధికారంలోకి వస్తామని, తమ ఎంపి రామ్మోహన్‌నాయుడు కేంద్ర మంత్రి అవుతారని కలగనలేదన్నారు. అలాగే మహారాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ విఎస్ఆర్ విమానం ఎక్కుతారని, అది ప్రమాదానికి గురవుతుందని తాము ఊహించామా.. అని ఆయన మీడియాతో అన్నారు. ఈ ప్రమాదంపై మాజీ సిఎం జగన్ చేసే ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవన్నారు. ఈ ఆరోపణలకు తాను ఎందుకు సమాధానం చెప్పాలి? తాము వివరణ ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు. విఎస్ఆర్ ఏవియేషన్ వ్యవహారంపై త్వరలో పూర్తి వివరాలు అందిస్తామన్నారు.

# రోడ్డు పై గుంతలు పూడ్చివేత



గుంతలు పుడ్చిస్తున్న సర్పంచ్ సుభాష్

**జఫర్గడ్ ప్రతినిధి,ఫిబ్రవరి 25, (తరంగాలు)**:షాపల్లి గ్రామం నుండి జఫర్గడ్ వెళ్లే ప్రధాన రోడ్డు గుంతలు పడడంతో ఎంతోమంది వాహనా దారులు ప్రమాదాలకు గురి అయ్యి గాయాల పాలవుతున్నరని షాంపల్లి గ్రామ సర్పంచ్ తాళ్లపల్లి సుభాష్ చంద్రబోస్ బుధవారం రోజున యువకుల సహాయం తోట్రాక్టర్ తో మొరం తెప్పించి గుంతలు పడిన చోట రోడ్డుపై మట్టి పోసి పూడ్చారు. ఈ కార్యక్రమంలో కుంట రమేష్ దారిపల్లి రాజకుమార్ మర్రి రమేష్ కాసర్ల రమేష్ బక్కయ్య మాస్ లు పాల్గొనడం జరిగింది.

# ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలి



విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేస్తున్న
ఆవోపా మండల అధ్యక్షులు ఆచూరి సురేష్

**జఫర్గడ్ ప్రతినిధి,ఫిబ్రవరి 25, (తరంగాలు)**:పదవతరగతి ,ఇంటర్ విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో పరీక్షలను రాయాలని ఆర్యవైశ్య అఫిషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ (అవోపా) మండల శాఖ అధ్యక్షులు అంచూరి సురేష్ సూచించారు.మండలంలోని టీబీ తండా శివారులో గల మా ఇల్లు ప్రజాదరణ అనాధాశ్రమంలోని పదవ,ఇంటర్ విద్యార్థులకు బుధవారం రోజున అవోపా మండల శాఖ పరీక్షల మెటీరియల్ ను అందచేసింది.ఈ సందర్భంగా అవోపా అధ్యక్షులు అంచూరి సురేష్ మాట్లాడుచూ అవోపా మండలశాఖ గత పదిహేను సంవత్సరాలుగా మండలంలో పలు సేవాకార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.విద్యార్థి దశలోనే విద్యార్థులు తమ జీవిత లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని ఆ దిశగా క్రమశిక్షణతో కృషిచేస్తే ఆ లక్ష్యాలను సులువుగా సాధించుకోగలుగుతారని వివరించారు.అనంతరం విద్యార్థులకు పరీక్షల మెటీరియల్ ను అందించారు.ఈ కార్యక్రమంలో అవోపా ఉపాధ్యక్షులుబెలిదె పూర్ణచందర్ ,అంచూరి యుగందర్ ,దాంశెట్టి సోమన్న, బజ్జూరి సుధీర్ ,బోనగిరి శ్రవణ్ కుమార్ ,గందె సోమన్న, బజ్జూరి సంతోష్ కుమార్ ,బోనగిరి నాగరాజు,బెలిదె అక్షిత్ ,ప్రజాదరణ ఆశ్రమ ఇంచార్జ్ పూజ తదితరులు హాజరయ్యారు.

# పాయిరాల శరత్ యాదవ్ కు జబర్దస్త్ రాజమౌళి సన్మానం



శరత్ యాదవ్ ను సన్మానిస్తున్న రాజమౌళి

**కేసముద్రం, మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి, ఫిబ్రవరి.25, తరంగాలు:**కేసముద్రం మున్సిపాలిటీ అమీనాపురం గ్రామంలో ఇటీ వలే కొత్తగా ఏర్పడిన మున్సిపాలిటీలో మున్సిపల్ ఎన్నికలు జరగగా బిఆర్ఎస్ నుండి 6 వ వార్డు నుండి పోటీ చేసిన పాయిరాల శరత్ యాదవ్ గెలుపొందగా జబర్దస్త్ సెలబ్రిటీ రాజమౌళి హార్దిక శుభాకాంక్షలు తెలియజేసి మిఠాయి తినిపించి,శాలువతో సత్కరించి ఘనంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో అమీనాపురం బిఆర్ఎస్ కార్యకర్తలు,యువకులు పాల్గొన్నారు.

# అంబాల యాకలక్ష్మి చిత్రపటానికి నివాళులర్పించిన అల్లం నాగేశ్వర్ రావు



నివాళులర్పిస్తున్న అల్లం నాగేశ్వరరావు

**కేసముద్రం ప్రతినిధి, ఫిబ్రవరి.25, తరంగాలు**:కేసముద్రం మండలం ఇంటికన్నె గ్రామానికి చెందిన అంబాల యాకలక్ష్మి ఇటీవలే మృతి చెందగా బుధవారం నాడు దశదిన కర్మ కార్యక్రమానికి హాజరై ఆమె చిత్రపటానికి కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈకార్యక్రమంలోవారితోపాటు ఇంటికన్నె గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజులపాటి మల్లయ్య,మాజీ సర్పంచ్ ముదిగిరిసాంబయ్య,12వ వార్డు కౌన్సిలర్ వీరేష్ యాదవ్,మాజీ ఉప సర్పంచ్ రఫీ,పోకల శ్రీనివాస్,రాజేష్, తదితరులు ఉన్నారు.

## ఇందిరమ్మా రాజ్యం అంటే

# పేదల ఇళ్ళు కూల్చాడమా

**ఉండటానికి స్థలం అడిగితే పేదల పై లాఠిఛార్జి చేస్తారా**
**పేదలకు అండగా నిలబడడం నేరమా**
**సిపిఐ( ఎంఎల్ )న్యూ డెమోక్రసీ**



**ఇల్లందు ప్రతినిధి ఫిబ్రవరి25( తరంగాలు):**ఖమ్మం లోని వెలుగుమట్ల ప్రాంతం లో భూమిలేని పేదలు గుడిసెలు వేసుకొని నివసిస్తుంటే వారి పైన లాఠిలతో కొట్టి బలవంతం గా కాళీ చేయించడాన్ని నిరసిస్తూ, బాధితుల పరామర్శకు వెళ్లిన నాయకుల ని అరెస్ట్ చేయడాన్ని నిరసిస్తూ సిపిఐ ( ఎంఎల్)న్యూడెమోక్రసీ కొమరారం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ప్రజల తో కలిసి నిరసన ర్యాలీ నిర్వహించారు. గుగులోత్ బిచ్చ అధ్యక్షతన జరిగిన కార్యక్రమం లో న్యూడెమోక్రసీ కొమరారం గ్రామ కార్యదర్శి మూడు మాలు, మండల కమిటీ సభ్యుడు జోగా క్రిష్ణ లు మాట్లాడుతూ, ఖమ్మంలో భూమి లేని నీరుపేద ప్రజలు గత 15 సంవత్సరాల నుండి గుడిసెలను వేసుకొని ఖమ్మం లో కూలి చేసుకొని బ్రతుకుతున్నారని, ప్రభుత్వం ఎలాంటి నోటీసు లు ఇవ్వకుండా అర్ధంతరంగా పోలీస్ లతో వచ్చి గుడిసెలను తొలగించడం అన్యాయమని,పేద ప్రజల ను పరామర్శించడం కోసం వెళ్లిన న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ నాయకుడు కామ్రేడ్ మధు ని, పివైయల్ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ కోలా లక్ష్మి నారాయణ, పాముల మోహనరావు, ఉమా శంకర్ ఇతర నాయకులని అన్యాయం గా అరెస్ట్ చేయడం దుర్మార్గం అని అన్నారు. ఇందిరామ్మా రాజ్యం అంటే పేదల ఇళ్ళు కూల్చాడమేనా అంటూ ప్రశ్నించారు. పేద ప్రజల ఉసురు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కి తగులుతుంది అని. రైతు ఏడ్చినా రాజ్యం, ఎద్దు ఏడ్చినా వ్యవసాయం, పేదల తో కన్నీళ్లు పెట్టించిన ప్రభుత్వం ఎప్పుడు బాగుపడలేదని అన్నారు. ఈ కార్యక్రమం లో న్యూడెమోక్రసీ నాయకులు కుంజా పాపయ్య, కుంజా నరసయ్య, ధర్మయ్య, భద్రాయ్య, బిచ్చ, దేవా, కౌసల్య, కమిలి, రాంచంద్, శ్రీను, నాగన్న, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం వెలుగుమట్లలో ప్రభుత్వ విధ్వంసం

**వెలుగుమట్ల బాధితులకు బాసటగా కేటీఆర్ నేడు ఖమ్మం పర్యటన**
**వెలుగుమట్ల బాధితులకు బాసటగా నిలవనున్న గులాబీ దళపతి**
**పేదల జీవించే హక్కును కాలరాస్తున్న రేవంత్ సర్కార్**
**కాంగ్రెస్ ఇందిరమ్మ రాజ్యంలో 'దమనకాండ'**
**పేదల ఇళ్లపై బుల్డోజర్ల దాడి దుర్మార్గం**
**ఎమ్మెల్సీ,ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్**




సమావేశంలో మాట్లాడుతున్న టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్

**ఖమ్మం జిల్లా బ్యూరో,ఫిబ్రవరి25, తరంగాలు :** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ 25 నెలల కాలంలో ప్రజలకు ఇచ్చిన గ్యారంటీల ను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని, తన వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికే ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీపై బురద జల్లే కార్యక్రమానికి తెరలేపిందని బిఆర్ఎస్ నాయకత్వం తీవ్రంగా విమర్శించింది. గత పదేళ్ల కేసీఆర్ పాలనలో జరిగిన అభివృద్ధిని ధ్వంసం చేయడమే లక్ష్యంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం పనిచేస్తోందని మండిపడింది. లగచర్లలో గిరిజన సోదరుల భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం లాక్కునేందుకు అర్ధరాత్రి పూట పోలీసులను, పారా మిలటరీ బలగాలను పంపి గర్భిణీలు, వృద్ధులని కూడా చూడకుండా విచక్షణారహితంగా దాడి చేసిన చరిత్ర ఈ ప్రభుత్వానిది. హైదరాబాద్‌లో హైడ్రా పేరుతో 40 ఏళ్లుగా నివసిస్తున్న పేదల ఇళ్లను కూల్చివేసి వారిని రోడ్డున పడేశారు. "రేవంత్ అంకుల్.. మంచి చేస్తారని ఓటు వేస్తే మా ఇళ్లు కూల్చారు" అని చిన్న పిల్లలు ఏడుస్తున్నా ఈ ప్రభుత్వానికి కనీసం జాలి కలగడం లేదని నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. నిన్న ఖమ్మం నడిబొడ్డున వెలుగుమట్ల గ్రామంలో జరిగిన ఘటన అత్యంత అమానుషం. భూదాన్ ట్రస్ట్ బోర్డు ద్వారా పట్టాలు పొంది, గత కొంతకాలంగా నివసిస్తున్న 1895 మంది పేద కుటుంబాలపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపింది. కోర్టులో స్టేటస్ కో ఆర్డర్ ఉన్నప్పటికీ, వేల సంఖ్యలో పోలీసులను మోహరించి ఒక యుద్ధ వాతావరణాన్ని సృష్టించారు. పత్రికా స్వేచ్ఛను హరించి, మీడియాను కూడా అనుమతించకుండా ఒక ఎన్‌కౌంటర్ సీన్‌ను తలపించేలా బుల్డోజర్లతో ఇళ్లను కూల్చివేయడం ప్రజాస్వామ్యానికే సిగ్గుచేటు. బాధిత కుటుంబాలకు భరోసా ఇచ్చేందుకు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) రేపు మధ్యాహ్నం 12:00 గంటలకు ఖమ్మం చేరుకోనున్నారు. వెలుగుమట్ల బాధితులను పరామర్శించి, ప్రభుత్వం చేసిన విధ్వంసాన్ని స్వయంగా పరిశీలిస్తారు.వెలుగుమట్ల బాధితులందరికీ తక్షణమే పునరావాసం కల్పించాలని, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కేటాయించాలని. మానవ హక్కుల ఉల్లంఘనపై సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తున్నాం. రేపటి కార్యక్రమంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, నామా నాగేశ్వరరావు మరియు జిల్లా ముఖ్య నాయకులు



పాల్గొంటారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న పార్టీ శ్రేణులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి కేటీఆర్ పర్యటనను విజయవంతం చేయాలని, బాధితులకు అండగా నిలవాలని పార్టీ తరపున విజ్ఞప్తి చేశారు.ఈ మీడియా సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, పగడాల నాగరాజు, భాషబోయిన వీరన్న, మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషయ్య, బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కర్నాటి కృష్ణ, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ మక్బూల్, లీగల్ సెల్ బిచ్చాల తిరుమలరావు, మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షులు తాజుద్దీన్, ఉద్యమకారులు పగడాల నరేందర్, నాయకులు తాతా ప్రసాద్, హనుమంతరావు, బలుసు మురళీకృష్ణ, మహమ్మద్ రఫీ, మంచా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# వెలుగుమట్ల భూదాన్ భూములపై చర్యలు పూర్తిగా చట్టబద్ధం

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
**రూ. 250 కోట్ల విలువైన ప్రభుత్వ ఆస్తి రక్షణ**
**వెలుగుమట్ల భూదాన్ భూములపై పత్రికా ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం జిల్లా బ్యూరో,ఫిబ్రవరి25, తరంగాలు :** వెలుగుమట్ల గ్రామ సర్వే నం. 147, 148, 149 లోని భూదాన్ భూములపై జిల్లా యంత్రాంగం చేపట్టిన కూల్చివేతలు, స్వాధీనం చర్యలు పూర్తిగా చట్టబద్ధమైన వని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.31 ఎకరాల 7 గుంటల భూదాన్ భూమి ఆక్రమణలో ఉండగా, సంబంధిత భూమి మొత్తం విలువ సుమారు 250 కోట్లకు పైగా ఉంటుందని, భూదాన్ బోర్డు భూమిని సిసిఎల్ఏ, హై కోర్ట్ ఆదేశాల మేరకు ప్రభుత్వం స్వాధీనంలోకి తీసుకోవడం ద్వారా భారీ స్థాయిలో ఆస్తిని రక్షించగలిగామని కలెక్టర్ తెలిపారు.ఫిబ్రవరి 24 నాడు నిర్వహించిన కూల్చివేతలపై తెలంగాణ హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేయగా, కోర్టు దానిని తిరస్కరించినట్లు కలెక్టర్ తెలిపారు. భూదాన్ యజ్ఞ బోర్డు, రెవెన్యూ శాఖ సమగ్ర విచారణలో నకిలీ పత్రాలు, అక్రమ కేటాయింపులు వెలుగు చూశాయని, ఇప్పటికే పలువురిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. హైకోర్టు స్టే ఉన్న నిర్మాణాలను మినహాయించి మిగిలిన భూమిని ప్రభుత్వం స్వాధీనం లోకి తీసుకున్నట్లు తెలిపారు. స్వాధీనం చేసుకున్న భూమిని భవిష్యత్ ప్రజా అవసరాలకు ఉపయోగిస్తామని, ఇండ్లు



జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

కోల్పోయిన వారిలో అర్హులైన స్థానిక పేదలకు ప్రభుత్వం తగు విధంగా న్యాయం చేయడానికి చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

జాతీయ దిన పత్రిక
తరంగాలు
THARANGALU DAILY NEWS
గురువారం 26ఫిబ్రవరి,2026


# మీ భద్రతే మా లక్ష్యం



పోలీస్ కమిషనర్ సునీల్ దత్




**ఖమ్మం జిల్లా బ్యూరో తరంగాలు :** ఖమ్మం : మీ భద్రత మా లక్ష్యం మని,భద్రత ప్రమాణాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. రోడ్డు ప్రమాదాలలో ఏ ఒక్కరూ ప్రాణాలు కోల్పోకుండా సురక్షితంగా గమ్యం చేరడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం,పోలీస్ శాఖ నిర్వహిస్తున్న "అరైవ్ ఆలైవ్" రెండోవ విడత రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలలో భాగంగా ఖమ్మం పోలీస్ కమిషనరేట్ వ్యాప్తంగా వారం రోజుల పాటు నిర్వహిస్తున్న రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలలో భాగంగా ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ హెడ్ క్వాటర్స్ లోని పోలీస్ కళ్యాణ మండపంలో బుధవారం ఆటో డ్రైవర్ల అవగాహన కార్యక్రమానికి పోలీస్ కమిషనర్ హాజరై రోడ్డు భద్రత పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ..రోడ్డు భద్రత నియమాలపైన అవగాహన లోపం వల్ల రోడ్డు ప్రమాదాలు అధిక సంఖ్యలో జరుగుతున్నాయన్నారు.నిర్ణీత వేగ పరిమితిని పాటించడం ద్వారా మన ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా రక్షించవచ్చని అన్నారు.నిర్లక్ష్య డ్రైవింగ్, అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం, హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగం లేకపోవడం, ఓవర్ టేక్ వంటి కారణాల వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటిస్తేనే ప్రమాదాలను తగ్గించవచ్చని అన్నారు. మొబైల్ ఫోన్ ఉపయోగిస్తూ వాహనం నడపడం ప్రమాదకరమన్నారు."సురక్షిత ప్రయాణం-- సంతోషకర గమ్యం" అనే లక్ష్యంతో అందరూ కలిసి పని చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.జిల్లాలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాల గణాంకాలను పరిశీలిస్తే, ఎక్కువ శాతం ప్రమాదాలు మానవ నిర్లక్ష్యం వల్లే జరుగుతున్నాయని తెలిపారు. 'అరైవ్ అలైవ్'కార్యక్రమంలో భాగంగా గ్రామాలు, పట్టణాలు, మండల కేంద్రాలు, జాతీయ రహదారులు, ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి అక్కడ ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. పాఠశాలలు, కళాశాలలు, బస్టాండ్లు, ఆసుపత్రులు, పరిశ్రమలు, మార్కెట్ ప్రాంతాలు, దేవాలయాలు, ప్రార్థనా మందిరాలు, ఫంక్షన్ హాళ్లు వంటి చోట్ల ప్రజలను నేరుగా కలుసుకుని అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. రోడ్డు భద్రత అనేది పోలీసుల ఒక్కరి బాధ్యత కాదని, సమాజం మొత్తంగా ముందుకు వస్తేనే ప్రమాదాలను తగ్గించగలమని అన్నారు. 'అరైవ్ అలైవ్' ఒక ఉద్యమంగా మారాలి ఈ కార్యక్రమాన్ని కేవలం ఒక అవగాహన కార్యక్రమంగా కాకుండా, ప్రజా ఉద్యమంగా మార్చాలన్నదే పోలీస్ శాఖ లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రతి వ్యక్తి ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ, ఇతరులను కూడా ప్రోత్సహిస్తేనే నిజమైన మార్పు సాధ్యమవుతుందని అన్నారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు, ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, అప్పలనాయుడు, ఎస్సై లు పాల్గొన్నారు.

## డివైడర్లలో పాదచారుల కోసం సందులు
# ఏర్పాటు చేయాలి

**అంబేద్కర్ సెంటర్-పూలే సెంటర్ మధ్య ప్రజలకు ఇబ్బందులు**

**ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కంటిపూడి అరుణ్ కుమార్ డిమాండ్**



**కసముద్రం, మహబూబాబాద్ జిల్లా,ప్రతినిధి, ఫిబ్రవరి.25, తరంగాలు:**కేసముద్రం అంబేద్కర్ సెంటర్ నుంచి పూలే సెంటర్ వరకు వాణిజ్య సముదాయాలు అధికంగా ఉన్న నేపథ్యంలో, రోడ్డు డివైడర్ల మధ్య పాదచారులు ఒకవైపు నుంచి మరోవైపుకు సురక్షితంగా దాటేందుకు వీలుగా చిన్న సందులు ఏర్పాటు చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కంటిపూడి అరుణ్ కుమార్ కోరారు.బుధవారం కేసముద్రంలో ఆయన మాట్లాడుతూ, కేసముద్రం మండల కేంద్రంలో ముఖ్యమంత్రి ప్రధాన సలహాదారు వేం నరేందర్ రెడ్డి నేతృత్వంలో కోట్ల రూపాయలతో రోడ్ల విస్తరణతో పాటు పలు అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. అయితే, నూతనంగా నిర్మిస్తున్న రోడ్డు డివైడర్లలో పాదచారులు ఒకవైపు నుంచి మరోవైపునకు వెళ్లేందుకు అవకాశం లేకుండా డిజైన్ చేయడం వల్ల ప్రజలకు తీవ్ర అసౌకర్యం ఏర్పడుతోందని పేర్కొన్నారు.ప్రత్యేకించి వాణిజ్య ప్రాంతాల్లో డివైడర్లకు సందులు లేకపోవడం వల్ల ప్రజలు చాలా దూరం తిరిగి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొందని అన్నారు.వృద్ధులు,మహిళలు, విద్యార్థులు రోజూ ఈ రోడ్డును దాటాల్సి వస్తుండటంతో ప్రమాదాలకు కూడా అవకాశం ఉందని హెచ్చరించారు. పాదచారుల రాకపోకలు తగ్గితే వాణిజ్య సంస్థలకు గిరాకీలు తగ్గి వ్యాపారులపై ఆర్థిక భారం పడుతుందని తెలిపారు.అభివృద్ధి పనులు ప్రజల సౌకర్యాన్ని దృష్టిలో పెట్టుకుని మానవ కేంద్రితంగా ఉండాలన్నారు.చిన్న మార్పులతో పెద్ద సమస్యలు పరిష్కరించవచ్చని, అందులో భాగంగానే అవకాశం ఉన్న ప్రతి చోట రోడ్డు డివైడర్లలో చిన్న సందులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ అంశంపై సంబంధిత ఇంజినీర్లు, అధికారులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు.ప్రజల భద్రత, వ్యాపారుల జీవనోపాధి రెండింటినీ దృష్టిలో పెట్టుకుని నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉందని కంటిపూడి అరుణ్ కుమార్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# కాంగ్రెస్ పార్టీ పేదల పక్షపాతి

**భూదాన్ భూములపై చేస్తున్న ప్రచారం ప్రతిపక్షాల కుట్ర**

**తీవ్ర స్థాయిలో మండిపడ్డ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు**



మాట్లాడుతున్న రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు

**ఖమ్మం జిల్లా బ్యూరో తరంగాలు :** జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వెలుగుమట్ల భూదాన్ భూములపై ప్రతిపక్షాలు చేస్తున్న ప్రచారం పై తీవ్ర స్థాయిలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు మండిపడ్డారు.అక్కడ నిజంగా పేదలు ఉంటే ప్రభుత్వం వారికి న్యాయం చేస్తుందని అన్నారు..తుమ్మల నాగేశ్వరరావు రాజకీయ జీవితంలో ఎక్కడైనా భూమి కబ్జా చేశారా అని బిఆర్ఎస్ నాయకుల ను ప్రశ్నించారు. ఇప్పుడు భూదాన్ భూములను ప్రభుత్వ పరంగా వినియోగిస్తుంది తప్ప ఏ ప్రయివేటు కంపెనీలకో ఒప్ప చెప్పడానికి కాదన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం లో భూదాన్ భూముల ఆక్రమణ దారులను కాళీ చేయించడానికి ప్రయత్నం జరిగిందని,కోర్టు రెవెన్యూ అధికారులకు కాళీ చేయించే హక్కు లేదని తీర్పు ఇచ్చిందని చెప్పారు.ఇప్పుడు సీసీఎల్ఏ వారు కోర్టు ఉత్తర్వులు ప్రకారం ఖాళీ చేయించారని తెలిపారు.గతంలో అక్కడ నిర్మాణం చేసుకున్న ఓ పది మంది కోర్ట్ కు వెళ్ళినప్పుడు వారికి స్టే ఇచ్చిందని మిగతా వారికి ఇవ్వలేదని అన్నారు.కొంతమంది వ్యక్తులు దళారీలుగా మారి డబ్బులు తీసుకుని గుడిసెలు వేయించారని మండిపడ్డారు.కోర్టు స్టే ఇచ్చిన 10 ఇళ్లను వదిలేసి మిగతా అక్రమనదారులను కాళీ చేయించడం జరిగిందని చెప్పారు.భూదాన్ భూమి పంచాయతీ ఇప్పటిది కాదని గత బిఆర్ఎస్ ప్రభుత్వం నుంచి ఉందన్నారు.గత ప్రభుత్వం లో ఉన్న మంత్రి కూడా కాళీ చేయించే ప్రయత్నం చేసింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు.బిఆర్ఎస్ నాయకులు వాస్తవాలు తెలుసుకోకుండా రాజకీయం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు.మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మీద బిఆర్ఎస్ నాయకులు బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని వాటిని పట్టించుకోవాల్సిన అవసరం తమకు లేదన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం లో జరిగిన ప్రక్రియనే ఇప్పుడు జరుగుతుందన్నారు.ఖమ్మం నియోజకవర్గనికి సంబంధించిన వారు అక్కడ 40 మంది కూడా లేరన్నారు..నిజమైన పేదలను గుర్తించి వారికి తప్పకుండా న్యాయం చేస్తామని తెలిపారు.భూదాన్ భూములకు వ్యవహారానికి సంబంధించి కేటీఆర్ వస్తున్నారని బిఆర్ఎస్ నాయకులు చెప్తున్నారని వారి మాటలు విని కేటీఆర్ వస్తే అబాసుపాలు అవుతారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం మేయర్ పూనకోల్లు నీరజ,డిసిసి మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహ్రా, ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతరావు,ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు పుచ్చలకాయల వీరభద్రం,జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దోబ్బల సౌజన్య, బాలగంగాధర్ తిలక్,తదితరులు పాల్గొన్నారు.

## పసికందు మృత్తికి కారణమైన నిందితులను కఠినంగా శిక్షించాలి

**ఖమ్మం బిజెపి టూ టౌన్ అధ్యక్షులు డి.వెంకటనారాయణ**



**ఖమ్మం జిల్లా బ్యూరో తరంగాలు :**నాగర్ కర్నూల్ జిల్లా కొమురెల్లి మల్లన్న జాతరలో రజక కుటుంబం పై జరిగిన దాడి, రెండు నెలల పసికందు మృతికి కారణ మైన నిందితులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని, ఖమ్మం బిజెపి టూ టౌన్ అధ్యక్షులు ధనియాకుల వెంకటనారాయణ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..మల్లన్న దర్శనం కోసం వెళ్ళిన చాకలి చంద్రకళ కుటుంబాన్ని కులం పేరుతో దూషిస్తూ ఆలయంలోకి రానివ్వకుండా కొందరు అగ్రకుల వ్యక్తులు అడ్డుకున్నా రని మండిపడ్డారు. ఈ క్రమంలో జరిగిన తోపులాట, దాడిలో రెండు నెలల పసికందు ప్రాణాలు కోల్పోవడం పట్ల రాష్ట్ర వ్యాప్తంగా వ్యవస్థ లో నిరసనలు వ్యక్తమవుతున్నాయని చెప్పారు. బాధితులకు న్యాయం చేయాలని కోరారు. మల్లన్న దర్శనం కోసం వెళ్లిన చాకలి చంద్రకళ కు టుంబాన్ని అడ్డుకోవడం సభ్య సమాజం తలదించుకోవాల్సిన విషయ మని మండిపడ్డారు. కులం పేరుతో దూషిస్తూ, ఆలయంలోకి ప్రవేశం లేకుండా అడ్డుకోవడమే కాకుండా, ఎదురు తిరిగినందుకు కుటుంబం సభ్యులపై విచక్షణ రహితంగా దాడి చేయడం దుర్మార్గమని అన్నారు. ఈ దాడిలోనే రెండు నెలల పసికందు మరణించడం అత్యంత విషా దకరమని, దీనికి బాధ్యులైన వారిపై హత్య కేసు నమోదు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

## వైస్ చైర్ పర్సన్ కి సన్మానం



**కేసముద్రం ప్రతినిధి, ఫిబ్రవరి 25, తరంగాలు:**కేసముద్రం మున్సిపాలిటీ వైస్ చైర్ పర్సన్ గా ఎన్నికైన డాక్టర్ అల్లం రమ-నాగేశ్వర్ రావుని నారాయణ పురం గ్రామ 4వ వార్డు సభ్యురాలు తాడూరి కవిత-ఉమేష్ (జర్నలిస్టు)దంపతులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## గ్రామ సమస్యలను పరిష్కరించాలని సర్పంచ్ కు వినతిపత్రం అందజేత



**నర్సింహులపేట ,ఫిబ్రవరి 26, తరంగాలు :**మండలంలోని రామన్నగూడెం గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని రామన్నగూడెం సర్పంచ్ దారెల్లి రాధిక కు బుధవారం అదే గ్రామానికి చెందిన కుదుర్ల నాగరాజు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ... గ్రామంలో కోతుల బెడద ఎక్కువ ఉండడంతో రైతుల పంటలను దెబ్బతీయడమే గాక ఇళ్లల్లోకి చేరి వృద్ధులకు మహిళలను చిన్నపిల్లలు ను ఇబ్బందులకు గురి చేస్తున్నాయని మరియు వీధి కుక్కలు కూడా ఎక్కువ ఉండడంతో గ్రామాల్లో చిన్నపిల్లలు రోడ్డుమీద తిరగాలంటే భయపడుతున్నారు. దోమలతో ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంది కావున సర్పంచ్ ఈ సమస్యలను పరిష్కరించాలని అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.

# మతసామరస్యానికి ప్రతీక పవిత్ర రంజాన్ మాసం

**జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి బండారు శ్రీనివాసరావు**





**మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి, ఫిబ్రవరి.25, తరంగాలు:**బుధవారం మహబూబాబాద్ పట్టణంలోని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ ( బాయ్స్ ) లో పవిత్ర రంజాన్ మాసం (ఇఫ్తార్ విందు) జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ విభిన్న సంస్కృతులకు, సాంప్రదాయాలకు నిలయమైన భారత దేశంలో ప్రతి ఒక్కరిని గౌరవించుకుంటూ, ప్రతి పండుగలకు ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలియజేసుకోవడం గొప్ప సంస్కృతి అన్నారు,బుధవారం ఇఫ్తార్ విందు ముస్లిం టీచర్స్ కు, ఉద్యోగులకు మిత్రులకు అందించడం సంతోషంగా ఉందని, ఇదే స్ఫూర్తితో ప్రతి ఒక్కరు సమైక్యత భావం మతసామరస్యానికే ప్రతీకగా ఉండాలని, రంజాన్ మాసంలో ముస్లిం సోదర, సోదరీమణులు భక్తిశ్రద్ధలతో అత్యంత పవిత్రంగా ఉపవాసాలు జరుపుకోవడం జరుగుతుందని వారందరికీ ఆయన ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు,ఈ సమావేశంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.శ్రీనివాస్ రావు, గిరిజన సంక్షేమ శాఖ అధికారి గుగులోత్ దేశీ రామ్ నాయక్, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి శ్రీమన్నారాయణ రెడ్డి, డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్, డీఎం సివిల్ సప్లై కృష్ణవేణి, అకౌంట్స్ ప్రాజెక్ట్ అధికారి కె.రాములు, మండల విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరరావు, రంజిత్, ఎండి సాజిత్, ఇస్మాయిల్, ఇమాముద్దీన్, సిద్దిక సదత్ , తదితరులు పాల్గొన్నారు..

THARANGALU DAILY NEWS
గురువారం 26ఫిబ్రవరి,2026
జాతీయ దిన పత్రిక
తరంగాలు

# అంగన్వాడీ కేంద్రంలో అక్షరాభ్యాసం





**వెల్జాల్ సెక్టార్ ఐసిడిఎస్ సూపర్వైజర్ తిరుమల**

**కల్వకుర్తి, ఫిబ్రవరి 25, తరంగాలు ప్రతినిధి:** రంగారెడ్డి జిల్లా ఆమనగల్ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ లోని వెల్జాల్ సెక్టార్ సూపర్వైజర్ తిరుమల ఆధ్వర్యంలో వెల్జాల్ (3) అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు అక్షరభ్యాసం అన్న ప్రసన్న కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా సూపర్వైజర్ తిరుమల మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, ఐదు సంవత్సరాలు లోపు చిన్నారులు అంగన్వాడీ కేంద్రాలలో ఇచ్చే పౌష్టికాహారం, ఇతర కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు.మరియు 3, నుండి 6 సంవత్సరాల లోపు ఉన్న చిన్నారులకు ఆధార్ కార్డు తీయించుకోవాలని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో, సుప్రవైజర్ తిరుమల, గ్రామ సర్పంచ్ వి రాములమ్మ, ఉప సర్పంచ్ శివ విజయలక్ష్మి, వార్డు సభ్యులు ఎండి సుభాన్, నాయకులు వారణాసి వెంకటేష్ ఏఎన్ఎం సువర్ణ,అంగన్వాడీ టీచర్, నస్రీన్ బేగం, ఆయా లక్ష్మమ్మ, ఆశా వర్కర్ సరస్వతి, మహిళలు తదితరులు పాల్గొన్నారు

# క్యాలెండర్,డైరీ ఆవిష్కరణ




**జఫర్గడ్ ప్రతినిధి, ఫిబ్రవరి 25, (తరంగాలు)** మండలం లోని కూనూర్ జడ్పీహెచ్ఎస్ లో బుధవారం టిపియూఎస్ సంఘం ఆద్వర్యంలో క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో కూనూర్ కాంప్లెక్ హెచ్.ఎం పర్వేజ్, సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అంకం సతీష్ కుమార్, జిల్లా కార్యదర్శి పాము సదాశివరావు, కాంప్లెక్స్ మ్యాథ్స్ ఉపాధ్యాయులు అయిత కృష్ణమోహన్, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనలో నిరుపేదలకు సొంతింటి కల నెరవేరింది

**మున్సిపాలిటీ కౌన్సిలర్ నాజియా మక్బూల్**



**కల్వకుర్తి, ఫిబ్రవరి 25, తరంగాలు ప్రతినిధి:** ప్రజా ప్రభుత్వంలో నిరుపేద ప్రజల సొంతింటి కల నెరవేరిందని కల్వకుర్తి మున్సిపాలిటీ 18వ వార్డు కౌన్సిలర్ నాజియా మక్బూల్ అన్నారు.బుధవారం కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని 18వ వార్డులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఇంటి నిర్మాణాలను కౌన్సిలర్ నాజియా మక్బూల్ పరిశీలించారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ నాజియా మక్బూల్ మాట్లాడుతూ 18వ వార్డులో ఇందిరమ్మ ఇంటి నిర్మాణ లబ్ధిదారుడు దస్తీ ఈదన్నకు రెండవ విడత బిల్లు మంజూరు,మత్తమల్ల అలివేలుకు చివరి బిల్లు మంజూరైనట్లు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వంలో అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయని తెలిపారు.కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో 18వ వార్డులో అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యేటట్లు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ విజయ్, కాలనీవాసులు హాజి,ఆమెర్, తదితరులు పాల్గొన్నారు.

# సీ.సీ.రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన వైస్ చైర్ పర్సన్ తల్లోజు గీత ఆచారి



**కల్వకుర్తి. ఫిబ్రవరి 25 తరంగాలు ప్రతినిధి:** ఆమనగల్లు మున్సిపాలిటీ 3వవార్డులోనిసాకిబండతాండ లో బుధవారం మున్సిపల్ వైస్ చైర్మన్ చైర్పర్సన్ గీతా చారి ఆధ్వర్యంలో సీసీ రోడ్డు పలనులను ప్రారభించడము జరిగింది.సీ.సీ రోడ్డు పనులు శంకుస్థాపన చేశారు.మూడవ వార్డులో పర్యటించి అక్కడ ఉన్న సమస్యలను ప్రజలతో మాట్లాడే అక్కడున్న సమస్యలను అడిగి తెలుసుకున్న ఆమనగల్లు మున్సిపల్ వైస్ చైర్పర్సన్ గీత చారి ఈ సందర్భంగా గీతచారి మాట్లాడుతూ అమనగల్ మున్సిపాలిటీన్ని అని రంగాలలో అభివృద్ధి చేస్తానని అన్నారు మున్సిపాలిటీ అభివృద్ధిన్ని ఓర్చుకోలేక కొంత మంది రాజకీయ నాయకులు విమర్శలు చేస్తున్నారు మీ విమర్శలను తిప్పి కొట్టే విధంగా అమనగల్ మున్సిపాలిటీ అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ సీనియర్ లీడర్ పత్య నాయక్,సక్రు నాయ,మణిపాల్ నాయక్, బాలు నాయక్, రవి రాథోడ్,బిందు రాథోడ్,శివరాం నాయక్,రమేష్, రాములు,బాల్ రాజ్,రతన్,దేవుల,బిచ్చ,శ్రీను,హాథిరామ్,పాల్గొన్న నాయకులు పాల్గొన్నారు.

# బాసర త్రిపుల్ ఐటీలో మరో విద్యార్థిని బలవన్మరణం




**ఇంజినీరింగ్ తొలి సంవత్సరం విద్యార్థిని వసంత ఆత్మహత్య**
**వసతి గృహంలో విషాద ఘటన**
**కారణాలపై దర్యాప్తు ప్రారంభం**





**బాసర, ఫిబ్రవరి 25 (తరంగాలు):** రాష్ట్రంలోని ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థ బాసర త్రిపుల్ ఐటీలో మరో విషాద ఘటన చోటుచేసుకుంది. ఇంజినీరింగ్ తొలి సంవత్సరం చదువుతున్న ఆర్. వసంత అనే విద్యార్థిని బాలికల వసతి గృహంలో బలవన్మరణానికి పాల్పడింది. ఈ ఘటనతో కళాశాల ప్రాంగణంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతురాలి స్వస్థలం వనపర్తి జిల్లా అని అధికారులు తెలిపారు. ఘటన విషయం తెలుసుకున్న సంస్థ సిబ్బంది వెంటనే కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. అనంతరం మృతదేహాన్ని బైంసా ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. అయితే ఈ ప్రక్రియను అధికారులు అత్యంత గోప్యంగా నిర్వహించినట్లు సమాచారం. ఘటనపై అధికారిక ప్రకటన వెలువడకపోవడం గమనార్హంగా మారింది. వసంత ఆత్మహత్యకు గల ఖచ్చితమైన కారణాలు ఇంకా తెలియరాలేదు. వ్యక్తిగత సమస్యలే కారణమా? విద్యాసంబంధిత ఒత్తిళ్లు ఏమైనా ఉన్నాయా? లేక ఇతర కారణాల వల్ల ఈ నిర్ణయం తీసుకుందా? అనే కోణాల్లో పోలీసులు దర్యాప్తు చేపట్టే అవకాశం ఉంది. సహవిద్యార్థులు, ఉపాధ్యాయుల నుంచి సమాచారం సేకరించనున్నట్లు తెలుస్తోంది. బాసర త్రిపుల్ ఐటీలో గతంలో కూడా విద్యార్థుల ఆత్మహత్యలు చోటుచేసుకోవడం ఆందోళన కలిగిస్తోంది. విద్యార్థుల మానసిక ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు. ఈ ఘటనపై పూర్తి స్థాయి విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి

# అంగన్వాడి కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసిన సర్పంచ్ స్వప్నబ్రహ్మారెడ్డి



**జఫర్గడ్ ప్రతినిధి,ఫిబ్రవరి 25,(తరంగాలు):** మండలం లోని తమ్మడపల్లి జి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాలను బుధవారం స్థానిక సర్పంచ్ అన్నం స్వప్నబ్రహ్మరెడ్డి తనిఖీ చేశారు. అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు, గర్భిణీలకు పంపిణి చేస్తున్న గుడ్లు, పాలు, బాలామృతాన్ని పరిశీలించారు. అలాగే మంచి పౌష్టిక ఆహారాన్ని ఇవ్వాలని సిబ్బందికి సూచించారు. అదే విధంగా ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకు రావాలని తెలిపారు. వారితో పాటు గ్రామ పంచాయతీ కార్యదర్శి హరీష్, గ్రామ పంచాయతీ సిబ్బంది, పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



**హనుమకొండ ప్రతినిధి,25 ఫిబ్రవరి, తరంగాలు :** హనుమకొండ వడ్డేపల్లి లోని ప్రభుత్వ పింగిలి బాలికల జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ బుధవారం తనిఖీ చేశారు.పరీక్షా కేంద్రంలోని పలు తరగతి గదులలో పరీక్ష జరుగుతున్న తీరును కలెక్టర్ స్నేహ శబరీష్ పరిశీలించారు. పరీక్షకు ఎంతమంది విద్యార్థులకు గాను ఎంతమంది హాజరయ్యారని డిఐఈవో ఎ. గోపాల్, పరీక్షా కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ సునీత, డిపార్ట్మెంటల్ అధికారి రమేష్ లను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పరీక్షా కేంద్రంలో కల్పించిన సౌకర్యాలను అడిగి అక్కడి పరిసరాలను పరిశీలించారు. సీసీ కెమెరాల నిఘాలో ప్రశ్నాపత్రాలను ఓపెన్ చేసి ఇన్విజిలెటర్లకు అందజేసే గదిని కలెక్టర్ పరిశీలించారు. పరీక్షా కేంద్రంలో పరీక్షల నిర్వహణ సజావుగా ఉండేలా చర్యలు చేపట్టాలని, పరీక్షల నిర్వహణకు సంబంధించిన పలు సూచనలను కలెక్టర్ చేశారు. ఈ సందర్భంగా డిస్ట్రిక్ట్ ఎగ్జామినేషన్ కమిటీ మెంబర్ కోటేష్, తదితరులు ఉన్నారు. అదేవిధంగా వడ్డేపల్లిలోని ఎస్సార్ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ ఎన్.రవి తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణ ఏర్పాట్లకు సంబంధించిన వివరాలను డీఐఈవో గోపాల్, ఇతర అధికారులను అడిగి తెలుసుకున్నారు.